ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సైబర్ నేరాలు, దొంగతనాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి
- ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి
- పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మద్దూర్, జూన్ 20 : ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైనా సేవలు అందిస్తూ, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. శుక్రవారం మద్దూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో నమోదైనా కేసుల వివరాలు, ఎక్కువ ఎలాంటి కేసులు వస్తున్నాయాని పలు రికార్డులు ఆయన తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని కేసు నమోదు అయిన వెంటనే రిసిప్ట్, ఎఫ్ఐఆర్ కాపీ తప్పకుండా ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది, 100డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపర్చుకుంటూ ప్రజలకు ప్రత్యేకంగా షీటీమ్స్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిఒక్కరూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని పేర్కొన్నారు. ఫంక్షనల్ వర్టికల్, 5ఎస్ అమలు, హెచ్‌ఆర్‌ఎం, జనరల్ డైరీ రికార్డులు, రిసెప్షన్, ఫిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రోకార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైనా విధులు నిర్వహిస్తున్నారు, పాత నేరసుథలు, నివాసాలకు కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని చెప్పారు. పోలీసు శాఖ నూతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

కృష్ణ కేజీబీవీలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

- పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్, జూన్ 20 : రాష్ట్రంలో భూ సమస్యల పూర్తిస్థాయి పరిష్కారానికే భూభారతి చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రెవె న్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె భూ సమస్యల కోసం మక్తల్, కమ్మత్, నర్వాలో ఎన్ని అర్జీలు వచ్చాయని తాసీల్దార్ చంద్రశేఖర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం 37 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో అర్జీ పెట్టుకున్న ప్రతి ఒక్క అప్లికేషన్‌ను పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రైతులకు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3500 అప్లికేషన్స్ వచ్చాయని పేర్కొన్నారు. గత నెల కొ డంగల్ నియోజకవర్గంలోని మద్దూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్లను పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల ఆగస్టు 14వ తేదీ వరకు పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్, డిప్యూటీ తాసీల్దార్ ఉన్నారు.

వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మాగనూరు, జూన్ 20 : విద్యార్థులకు వంట వండే సమయంలో వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కృష్ణ, మాగనూర్ రెవెన్యూ కార్యాలయాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పరిశీలించారు. స్వీకరించి దరఖాస్తులను కేటగిరిల వారీగా త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 3,500 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం కృష్ణ మండలంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు వసతి గృహంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మాగనూర్, కృష్ణ మండలాల తాసీల్దార్లు నాగలక్ష్మి, శ్రీనివాస్, ఎంపీడీవో జానయ్య, ఎస్వో శాలిని, ఆర్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి మాజీ మంత్రి పరామర్శ

పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, జూన్ 20 : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్ర చికిత్స చేయించుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మాజీ మంత్రులు డాక్టర్ లక్ష్మారెడ్డి, మహమూద్‌అలీ కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మంత్రి వాకిటి శ్రీహరికి వినతి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు

ఊట్కూర్, జూన్ 20 : గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంవత్సర కాలంగా నిధుల లేక పోవడంతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులకు వెంటనే ప్రమోషన్స్ కల్పించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు జగదీశ్, వీరన్న, గౌతమ్ గౌడ్, నాగిరెడ్డి, రవికుమార్, అచ్చుతానంద, మధు, అర్జున్, మల్లేశ్, సాయినాథ్, లింగప్ప, శివయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మరికల్, జూన్ 20 : ఇందిరమ్మ ఇండ్ల పేదలకు సొంతింటి కల నిజమవుతుందని, పేదలకు వరంగా ఇందిరమ్మ ఇండ్లు మారుతున్నాయని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. నారాయణ పేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో హౌజింగ్ డీఈ హరికృష్ణ, ఎంపీడీవో కొండన్న, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, హరీశ్‌కుమార్, రాములు, చెన్నయ్య, కృష్ణయ్య, రాజు, సూర్యప్రకాశ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత

జడ్చర్లటౌన్ : సీడీపీవోకు సమ్మె నోటీసు ఇచ్చిన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 20 : జూలై 9న జరిగే దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో పాల్గొనేందుకు వివిధ సంఘాల కార్మికులు శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, కలెక్టర్ ఏవో శంకర్‌తోపాటు వివిధ శాఖాల అధికారులకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు మాట్లాడుతూ సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, జూన్ 20 : వచ్చే నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్ల సీడీపీవో శోభారాణికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహకార్యదర్శి సత్తయ్య మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేపడుతున్నారని చెప్పారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్‌కోడ్‌లను అమలు చేస్తోందని, తద్వారా కార్మికులు అన్ని రకాల నష్టపోతారన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడుతున్న సమ్మెలో కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సరోజ, ప్రభావతి, రాజ్యలక్ష్మి, గౌరి, మహబూబాబేగం, విజయ, కవిత, జయమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక.. ప్రగతికి దిక్సూచి కావాలి

- పురపాలక పరిపాలన రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ టీకే.శ్రీదేవి

స్టార్టప్ సమ్మిట్ స్టాల్స్‌ను సందర్శిస్తున్న పురపాలక పరిపాలన కమిషనర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 20 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక.. పాలమూరు ప్రగతికి దిక్సూచి కావాలని పురపాలక పరిపాలన రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ టీకే.శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఆమె మహబూబ్‌నగర్‌లో పర్యటించి మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలన్నారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ అభివృద్ధి పనులు, తడిపొడి చెత్త విభజనపై అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాల్వల్లో పూడికతీత పనులపై వివరాలు సేకరించారు. పాలమూరులో పారిశుధ్యం మెరుగుపర్చడంతోపాటు పట్టణ రూపురేఖలు మార్చేందుకు వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు పర్చాలని ఆదేశించారు. ప్రణాళిక అమలులో వార్డు అధికారులు, పారిశుధ్య సిబ్బంది, రెవెన్యూ, ఇతర విభాగాల మధ్య సమన్వయం కుదిరితేనే ప్రణాళిక విజయవంతమవుతుందన్నారు. ఒక మార్పు–అభివృద్ధి మలుపు అనే నినాదంతో మొత్తం 50 అంశాలలో రోజుకో కార్యక్ర మం విధిగా చేపట్టాలని సూచించారు. సామాజిక, స్వ చ్ఛంద, మహిళా సంఘాలను భాగస్వాములను చే యాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు.

స్టార్టప్ సమ్మిట్ స్టాల్స్ సందర్శన

మహబూబ్‌నగర్ పట్టణంలోని శిల్పారామం వేదికగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి వేస్ట్ మేనేజ్‌మెంట్ మీద స్టార్టప్ సమ్మిట్‌ను శుక్రవారం నిర్వహించింది. ఈ సమ్మిట్‌కు 40 స్టార్టప్స్ వచ్చాయి. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్టార్టప్ సమ్మిట్‌ను రాష్ట్ర పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ టీకే.శ్రీదేవితో కలిసి ప్రారంభించి, స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టార్టప్‌లపై పూర్తి అధ్యాయనం చేసి మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థకు అవసరమైన వాటిని వినియోగించుకుంటామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్‌రెడ్డి, నగరపాలక కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐ అప్పయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకే 'ఉల్లాస్'

- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శివయ్య

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శివయ్య

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 20: ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శివయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో 'ఉల్లాస్ యాప్'పై జిల్లా కోఆర్డినేటర్స్ ద్వారా మండలాల్లో ట్రైనింగ్ ఇవ్వడానికి ఎంఆర్‌పీలు, ఏపీఎంఐఎస్‌లకు, ఎస్జీటీ టీచర్లకు జిల్లా స్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం మనందరి బాధ్యత అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 8,74,945 ఉండగా అక్షరాస్యత శాతం 60.99 మాత్రమే ఉందన్నారు. ఉల్లాస్ మొదటి విడుతలో భాగంగా 64,467మందిని అక్షరాస్యులుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎస్‌హెచ్‌జీ గ్రూపులు 11,262 ఉండగా వాటిలో సభ్యులు 3,33,714 మంది ఉన్నట్లు గుర్తించరన్నారు. ఇందులో నిరక్షరాస్యులు 1,41,298మంది ఉన్నారని వారిలో 64,467 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఎన్ఐఎల్‌పీ (న్యూ ఇండియా లిట్రసీ ప్రోగ్రాం) ఉల్లాస్–అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ సొసైటీ) మహిళా అక్షరాస్యత సాధనకై కలెక్టర్, డీఈవో, డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాసిద్, ఏపీడీ శారద, ఏపీవోలు రాజేంద్రప్రసాద్, అనిల్‌కుమార్, నాగరాజు, ఫరీద్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ విరాళం

నవాబ్‌పేట, జూన్ 20 : మండలంలోని యన్మన్‌గండ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యూనియన్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కంప్యూటర్, ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఎస్‌బీఐ ఆర్‌ఎం రామ్మూర్తి, యూనియన్ సభ్యులు రాములు, మదన్‌మోహన్, సుధాకర్, నరేశ్, లక్ష్మయ్య, హన్మంతు, రఘువీర్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

నవాబ్‌పేట, జూన్ 20 : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో జయరామ్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి సూచించారు. మండలంలోని కామారం, పల్లెగడ్డ గ్రామాల్లోని వీధుల్లో శుక్రవారం పర్యటించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. వర్షాకాలం కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేటట్లు చూసి వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలన్నారు.

చదువు పేరుతో ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాపారం

జడ్చర్లటౌన్, జూన్ 20 : ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా చదువు పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నారని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను ఆరోపించారు. శుక్రవారం జడ్చర్లలోని అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన స్వేరోస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలను పాఠశాలల్లోనే విక్రయించటమే కాకుండా వారు సూచించినా దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మహేశ్, శ్రీను, రమేశ్, గణేశ్ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తికి ప్రతీక ఒలింపిక్ డే రన్

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఒలింపిక్ రన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 20 : విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఎన్నో సంవత్సరాలుగా ఈ ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన 39వ ఒలింపిక్ డే రన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలోని బాలబాలికల్లో క్రీడలపట్ల ఆసక్తి పెంచడానికి వారికి కావాల్సిన సామగ్రీ పంపిణీ చేసేందుకు పాఠశాలలను ఎంపిక చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడాల్లో విద్యార్థులు రాణించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి కురుమూర్తి, డీవైఎస్‌వో శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి మిథున్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 20 : ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సమాంతరంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతిభ విద్యా సంస్థలు శుక్రవారం మహబూబ్‌నగర్ తిరుమల హిల్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన మహతి హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్‌నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులను భవిష్యత్తుకు అనుగుణంగా ఇంజినీర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా నూతనంగా పాఠశాల ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థిని మంజుశ్రీ నీట్ ఎంట్రన్స్‌లో ఆల్‌ఇండియాలో 1902 ర్యాంకు సాధించినందుకు ఆమెను ఎమ్మెల్యేలు సత్కరించి అభినందించారు. కార్యక్రమాల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, మహతి పాఠశాల చైర్మన్ మంజులాదేవి, డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

22న 'ఒలింపిక్ డే రన్'

మక్తల్, జూన్ 20 : ఒలింపిక్ డేను పురస్కరించుకొని ఈనెల 22న మక్తల్‌లో ఒలింపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నిర్వాహకుడు గోపాలం అన్నారు. శుక్రవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 23న ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన మక్తల్‌లో భారీ ఎత్తున ఒ లింపిక్ డే రన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రన్ ఆదివారం ఉదయం 7 గంటలకు మక్తల్ నల్లజానమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వ రకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 39వ ఒలింపిక్ డే రన్‌లో నియోజకవర్గంలోని యువకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి, ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో విష్ణువర్ధన్‌రెడ్డి, రమేశ్‌కుమార్, అమ్రేశ్ పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

జడ్చర్లటౌన్, జూన్ 20 : జడ్చర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని యా ప్రాంతాల్లో వివిధ కారణాలతో సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా జడ్చర్ల పోలీసులు విచారించి సెల్‌ఫోన్లను గుర్తించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న 50మంది బాధితులకు శుక్రవారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి జడ్చర్ల సీఐ కమలాకర్ బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. పొగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి దక్కడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

ముగ్గురికి రిమాండ్

మహబూబ్‌నగర్, జూన్ 20 : ఆక్రమంగా గంజాయి తీసుకోని వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి నుంచి 200గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 6 గంటలకు మహబూబ్‌నగర్ పట్టణ శివారులోని అప్పన్నపల్లి బ్రిడ్జి వద్ద ఎక్సైజ్ ఎస్సై సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వెళ్తున్న వారిని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. ఈ మేరకు వివరాలు సేకరించగా మహబూబ్‌నగర్ చెందిన పానుగంటి ఆంజనేయులు, మ్యాతరి రాజ్‌కుమార్, చౌడం రమేశ్‌లుగా గుర్తించి ముగ్గురిపై కేసు నమోదు చేసుకొని న్యాయస్థానం ఆదేశానుసారం రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలో పోలీసులు కళానందం, బబ్బిశ్‌రెడ్డి, రమేశ్, అంజి, కృష్ణ, వినోద్, నాగరాజు ఉన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంక్ వితరణ

మక్తల్, జూన్ 20 : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో మక్తల్ ఎంపీపీఎస్ ఎస్సీ వాడ పాఠశాలకు వాటర్ ట్యాంక్ వితరణ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ వ్యవస్థాపకుడు తారక్‌నాథ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ బ్రాంచ్ సిబ్బంది వాటర్ ట్యాంక్‌ను, విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది భ్రమరాంబ, నర్సింహులు, దిలీప్, శ్రీనివాస్, సుమన్‌శెట్టి, శ్రీబిందు, మధుసూదన్, కిష్టప్ప, జగదీశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

జడ్చర్లటౌన్, జూన్ 20 : సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ హెల్త్, ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ పద్మజ సూచించారు. మండలంలోని మల్లెబోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థుల